క్లుప్తంగా

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్: హిందూ వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం చేపట్టే హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. జగద్గిరిగుట్ట హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమయ్యే ఈ శోభా యాత్ర శ్రీనివాస్‌నగర్, చంద్రగిరినగర్, రోడా మేస్త్రీనగర్, షాపూర్‌నగర్, చింతల్ మీదుగా ఐడీపీఎల్ వరకు సాగుతుందని తెలిపారు. గతేడాది నిర్వహించిన విధంగానే ఈ సంవత్సరం కూడా శాంతియుత వాతారణంలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. హిందూవాహిని, బీజేపీ అనుబంధ సంస్థల సమన్వయంతో యాత్రకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలీసులు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా శోభాయాత్ర కొనసాగేలా చూడాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు శోభాయాత్రలో పాల్గొని హిందూ ఐక్యమత్యాన్ని చాటాలని కోరారు.

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి



ఆస్తిపన్నుకు సంబంధించిన చెక్కును తీసుకుంటున్న చైర్మన్

కుత్బుల్లాపూర్: గృహ యజమానులు ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న 5శాతం రాయితీని పొందాలని కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్నుకు సంబంధించి పలువురు చెక్కులు, నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీ ఆస్తి పన్ను చెల్లించే వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ట్రెడిషనల్ డే



సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

నిజాంపేట్: బాచుపల్లిలోని వీఆఎస్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బుధవారం సంప్రదాయ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు తెలుగుతనం ఉట్టిపడేలా దుస్తులు ధరించి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన క్రైసెండో బృందం సభ్యులు నిర్వహించిన సంగీత కార్యక్రమం ఆకట్టుకుంది.

నేడు మ్యూజికల్ నైట్

రాహుల్ సిప్లిగంజ్‌తో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేశామని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈనెల 6న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు మ్యూజికల్ నైట్ కొనసాగుతుందన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

సుభాష్‌నగర్: విద్యార్థులను సమాజంలో ఉన్నత్తులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని జీడిమెట్ల సీఐ పవన్ అన్నారు. గాజులరామారంలోని వైష్ణవి పాఠశాలలో బుధవారం జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

బాలలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



దుండిగల్: బాలల సంరక్షణ బాధ్యతతో పాటు వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యుడు ఆర్‌జి ఆనంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేటలోని బాలుర వసతి కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అక్కడ పిల్లలకు అందుతున్న ఆహారాలు, మౌలిక వసతులపై ఆరా తీశారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు శిభారాణి, స్థానిక సూపరింటెండెంట్ సంగమేశ్వర్, ఉపాధ్యాయులు సంధ్య, మంజుల ఇతర సిబ్బంది ఉన్నారు.



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ గౌరీష్



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్మన్ కృష్ణవేణి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి

బాబూ జగ్జీవన్‌రామ్‌కు

ఘన నివాళులు

భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలు, అసమానతలను తొలగించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. దళితులకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కల్పించడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమర యోధుడని.. అంతే కాకుండా ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని కోరారు. – కుత్బుల్లాపూర్



శంభీపూర్ గ్రామంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీనగర్‌లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు

'ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపీ యత్నిస్తోంది'

- శాసన మండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- రాజీవ్‌గృహకల్ప, తెలుగుతల్లినగర్‌లో పర్యటన
- తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తామని హామీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: కులాలు, మతాలు, ప్రాంతాలుగా విభజించి బీజేపీ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని.. దీనిని ప్రజలందరూ సమర్థవంతంగా తిప్పి కొట్టాలని శాసన మండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, తెలుగుతల్లి నగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇటీవల రాజును కలిసి తమ సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన ఆయన బుధవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా ఇళ్ల పట్టాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా పర్యటించిన ఆయనకు ప్రజలు మంగళహారతులు పట్టి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

అన్ని ఆధారాలతోనే బండి సంజయ్‌ను అరెస్టు..

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. దీనిని ఓర్వలేక బీజేపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. పదో తరగతి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ విషయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పాత్ర ఉందన్నారు. పేపర్ లీక్ అయిన వెంటనే ఆయన వాట్సాప్‌కు మెసేజ్ వచ్చిందని.. అన్ని ఆధారాలతోనే పోలీసులు బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారన్నారు. సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలనే దురాశతో బీజేపీ నాయకత్వం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలత, జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు సోమేశ్‌యాదవ్, శ్రీకాంత్, రుద్రా అశోక్, విజయరామరెడ్డి, మంగ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తా..

- జీడిమెట్ల బస్ డిపో ఎదురుగా ఉన్న సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులు తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షకు దిగారు. బుధవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. కార్మికులకు న్యాయమైన డిమాండ్లు, వేతనాల చెల్లింపు విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
- నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ రాజును కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన ఆయా శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



రాజుకు స్వాగతం పలుకుతున్న స్థానిక ప్రజలు

వెల్‌డన్ బ్రదర్

ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యేను మెచ్చుకున్న మంత్రి

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి వెల్‌డన్ బ్రదర్ అంటూ ట్విట్టర్ వేదికగా మెచ్చుకున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు భౌరంపేట్ సింహపురి కాలనీలో వివేకానంద పార్క్‌లో మురుగు చేరుతున్న విషయమై కాలనీవాసులు మంత్రి కేటీఆర్‌కి ట్వీట్ చేశారు. దీంతో ఆయన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌కు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్ధగంట వ్యవధిలో సింహపురికాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే స్థానిక కమిషనర్ సత్యనారాయణరావును పిలిపించారు. పార్కు పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలం యజమానితో మాట్లాడి మురుగు పార్కులో చేరకుండా చూడాలన్నారు. అవసరమైన నిధులు కేటాయించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అంతే కాకుండా పార్క్‌లో లైట్లు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.



సమస్యపై స్పందించాలని ఎమ్మెల్యే వివేకానంద్‌కు మంత్రి కేటీఆర్ ట్వీట్



ఎమ్మెల్యే స్పందించిన తీరుపై ట్విట్టర్ వేదికగా మెచ్చుకున్న మంత్రి కేటీఆర్



సింహపురి కాలనీలో పర్యటించి సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఆదర్శ వివాహం



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని గౌరీ ఆశ్రమంలో బుధవారం 18వ ఆదర్శ వివాహం జరిగింది. ఆశ్రమానికి చెందిన బిందు ఎంబీఏ చదివి హెచ్ఎస్‌బీసీలో ఉద్యోగం చేస్తోంది. కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన గోపికి ఇచ్చి వివాహం జరిపించారు. మధులిక నమిట్, అగర్వాల్ దంపతులు ముందుకొచ్చి కన్యదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు దయానంద గౌరీ, మీరా గౌరీ, ఇన్‌చార్జ్ లక్ష్మి పాల్గొన్నారు. – సుభాష్‌నగర్

'విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు'

అడ్డగుట్ట: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ప్రశ్న పత్రాల వరుస లీక్‌ల ఘటనలతో విద్యార్థుల జీవితాలు ఆగమవుతున్నాయని తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తెలంగాణ తల్లుల సంఘం ఆధ్వర్యంలో అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ఎంతోమంది తల్లిదండ్రులు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొని కూడా తమ పిల్లలను చదివిస్తుంటే, పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితిలో నేటి విద్యాశాఖ ఉందని విమర్శించారు.

అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలపై దృష్టి

టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి

జగద్గిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలపై దృష్టి సారిస్తామని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్‌గృహకల్పలో పర్యటించిన ఆయన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మద్దతు తెలపాలని కోరారు. అనంతరం హన్మంతరెడ్డి మాట్లాడుతూ... మోసపూరిత హామీలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ లకు ఈసారి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ గణేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు శ్రీనివాస్‌చారి, వీరారెడ్డి, అంజిరెడ్డి, మాధవరెడ్డి, సాయిరెడ్డి, మహిళా నాయకులు కౌసల్య, కమల, యువజన కాంగ్రెస్ నాయకులు స్యాంసన్, ఆర్‌కే శ్రీనివాస్, జేమ్స్, సంజీవరెడ్డి, పండరిరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ వైఎస్సార్‌టీపీ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్



నిజాంపేట్: వైఎస్సార్‌టీపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా కస్తూరి రాజ్‌కుమార్ నియమితులయ్యారు. నగరంలోని లోటస్ పాండ్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఉత్తర్వులను జారీ చేసి రాజ్‌కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాంపేట్ కార్పొరేషన్‌లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన వైఎస్సార్‌టీపీ కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ రామాగౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



గాంధీలో చికిత్స పొందుతున్న వ్యక్తి

కుత్బుల్లాపూర్: ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర సమీపంలోని జాతీయ రహదారి-44 పైన చెన్నై షాపింగ్ మాల్ వద్ద బుధవారం ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా టీవీఎస్(టీఎస్ 11 ఈపీ 1067) వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానికంగా ఉన్న రష్ ఆస్పత్రిలో చేర్పించారు. అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన టీవీఎస్ వాహనం జావెద్ అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించారు. రెండు రోజుల క్రితం ఘట్‌కేసర్‌లో వాహనం చోరీకి గురైందని తెలిపారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లీకులపై గళమెత్తితే అరెస్టులా.?

- బండి సంజయ్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు
- నియోజకవర్గంలో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం

నిజాంపేట్: అక్రమ కేసులతో రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకు యత్నిస్తోందని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు సతీష్ అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ మేరకు బుధవారం నిజాంపేట్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు నియమకాలకు నోటిఫికేషన్లు ఇచ్చి అక్రమకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రస్తుతం టెన్త్ తరగతి ప్రశ్న పత్రాల లీక్‌పై గలమెత్తుతున్న బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు ప్రతిపక్షాల గొంతుల నొక్కుతున్నారని అన్నారు.

ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం..

ఎన్ని అరెస్టులు చేసినా బీజేపీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. నిరసనకారులను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, జిల్లా ట్ర మోర్చా అధ్యక్షుడు రామచంద్రనాయక్, బీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు కాశి, ప్రధానకార్యదర్శి భిక్షపతి యాదవ్, కృష్ణ, సెక్రటరీ సత్యనారాయణ, మదన్‌గౌడ్, ప్రసాద్‌రాజు, కొంకి రాము, సైదులు, సుధాకర్ రెడ్డి, నవ్య, సీత, ఉదయ్, ఎల్లస్వామి, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తోంది..

సుభాష్‌నగర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం సూరారం చౌరస్తాలో బీజేపీ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ నిరసనలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు భావిగడ్డ రవి, కంది శ్రీరాములు, దుర్యోధనరావు, వారాల మహేష్, దారం సాయికుమార్, నాగరాజు, పత్తి రఘుపతి, మారి గణేష్, అంగిడి మల్లేష్, దేవర రమేష్, విజయేందర్ రెడ్డి, గందం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



సూరారం చౌరస్తాలో నిరసన తెలియజేస్తున్న బీజేపీ నాయకులు



నిజాంపేట్‌లో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు